


# హరిశ్చంద్రుడు

జి.సి.జీవి

" ప్రవీణా! నే నెటువంటి ఆపదలో చిక్కుకున్నానో, ఈ ఆపద లోంచి తప్పించగల వారెవరో, అందుకు నువ్వు చేయగల సహాయ మేమిటో అంతా వివరంగా ఇదివరకే నీతో మాట్లాడాను. ఆలోచించుకొని నాలుగైదు రోజుల్లో నీ నిర్ణయం చెబుతానని మాటిచ్చావు. కాని నే నెన్నిసార్లు నీతో మాట్లాడాలని ప్రయత్నించినా నా మాటలు సాంతం వినిపించుకోకుండా ఫోను కట్ చేస్తూ వచ్చావు. ఫోన్ కట్ చేయగలవేగాని ఉత్తరం చింపెయ్యలేవు కదా? అందుకే ఎవరికంటా పడకుండా నీకు మాత్రమే అందేలా ఈ ఉత్తరం పంపుతున్నాను. ఆఫీసు డబ్బుని సొంతానికి వాడుకోవడం నేరమే, కాదనను. కాని ఈ నేరానికి శిక్షగా ఉద్యోగం వదులుకోటానికి మాత్రం నేను సిద్ధంగాలేను. పదిరోజులు గడువిస్తే ఆ పదివేలూ తెచ్చి కట్టేస్తానని మీ ఆయన్ని ఎంతగానో ప్రాధేయ పడ్డాను! నీ భర్త స్థానంలో మరో మేనేజర్ వుండివుంటే నాకు తప్పకుండా సాయపడే వాడు. కాని మీ

'హరిశ్చంద్రుడు' చేతులు విదిల్చాడు. బాధ్యత అనీ, ఉద్యోగ ధర్మమని నీతి సూత్రాలు వల్లిస్తున్నాడు. నేరం చేసిన వాళ్ళంతా శిక్షించ బడటం లేదు. అవినీతికి పాల్పడిన వాళ్ళంతా అధోగతి పాలు గావడం లేదు. ఈ విషయం నీ హరిశ్చంద్రుడికి తెలీకపోవచ్చుగాని నీకూ నాకూ బాగా తెలుసు. నీతికి అవినీతికి మధ్య సరిహద్దు రేఖ తెచ్చుకొని ఆలోచించు..." ప్రవీణకి చేతులు ఒణకసాగేయి. ఉత్తరం లోని అక్షరాలు కలగాపులగంగా కనిపించి గతాన్ని గుర్తుకు తెచ్చేయి. బుసలు కొడుతున్న ఆ అక్షర పంక్తుల మీద గతం తాలూకు నీడలు కమ్ముకుంటున్నాయి. ఆ నీడల్లోంచి భయంకరంగా ఒక మెరుపు మెరిసింది. ఆ మెరుపు వెలుగులో రెండేళ్ళనాటి సంఘటన పడగ విప్పి



చాలా పల్చనిది. ఆ రేఖని మనిద్దరం కలిపి చెరిపేసిన ఆ రోజు... ఆ నిమిషాలు నువ్వింకా మరచిపోయి వుండవు. ఒక్కసారి గుర్తుకు

వికృతంగా నాట్యం చేసింది...

* * *

ప్రవీణకి పెళ్ళయిన తొలిరోజులు. హైదరాబాదులో విద్యానగర్ కాల

నీలో ఒక చిన్న ఫ్లాట్‌లో అద్దె కుంటూన్న దినాలు.తను, ఆయనా-ఇద్దరే. వైవాహిక జీవితపు తొలి దినాల మాధుర్యమంతా, కోరికల వెచ్చదనమంతా, ఎవరి అడ్డూ, అదుపూ లేకుండా అనుభవిస్తున్న రోజులు. అప్పుడొచ్చి పడింది తమి ద్దరి మధ్య ఆ ఎడబాటు. నెల్రోజుల పాటు ట్రైనింగ్‌కి బొంబాయి వెళ్ళా లనీ, అది పూర్తయిన వెంటనే తనకి బ్రాంచి మేనేజరుగా ప్రమోషన్ అవుతుందనీ అన్నారు ఆయన.

"నేనూ వస్తాను మీతో" అంది ప్రవీణ.

"ట్రైనింగ్ కాలేజీ హాస్టల్లో వెళ్ళా లని వుండనివ్వరే. ఏం చెయ్యను?" అంటూ తన బుగ్గ గిల్లి రైలెక్కారు ఆయన.

ఆ నెల్రోజులూ భోంగిర్‌లో అన్నయ్య వాళ్ళింట్లో గడిపి రావా లని బయలుదేరింది ప్రవీణ.

అన్నా వదినలు భార్యా భర్తల్లా కాకుండా, ఆజన్మ విరోధులవలె రోజూ కీచులాడుకోవడం, ఎడ మొఖం పెడ ముఖంగా వుండటం చూసి భరించలేకపోయింది. వారం రోజులు తిరక్కుండానే హైదరా బాదుకి తిరిగొచ్చేసింది.

ఆ రోజు ఆదివారం.

బయట వాతావరణంలాగే ప్రవీణ మనస్సు ఏదో చికాగ్గా, ఏదో ముసురు పట్టినట్టుగావుంది. సాయం కాలం కను చీకటి పడుతోన్న వేళ పక్క పోర్షన్ వాళ్ళు సినిమాకి వెడుతూ తనని కూడా రమ్మని పిలిచినా, వెళ్ళడానికి మనస్కరిం చక రానని చెప్పింది. కాసేపు బాల్కనీలో అటూ ఇటూ పచార్లు చేసింది. చలిగాలి వీస్తున్నట్టుగా అని పించి, గదిలోకొచ్చి లైటు వేసింది. మంచం మీద వాలి మధ్యలో వది లేసిన హెరాల్డ్ రాబిన్స్ నవల చదు వుతూ కూర్చుంది ప్రవీణ.

బయట కాలింగ్ బెల్ రెండుసార్లు మోగింది. ఉలిక్కిపడి చదువు తూన్న పేజీ దగ్గర మడత పెట్టి పుస్తకం మూసింది. మంచం దిగి వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా నిలబడి వున్నాడు రాజారావు!

"హల్లో ప్రవీణా! ఏవిఁటలా నిల బడిపోయావు శిలా ప్రతిమలా? అప్పుడే మరిచి పోయావా?" నవ్వుతూ అన్నాడు.

బయట సన్నగా వర్షం పడుతోంది. అతని బట్టలు కొద్దిగా తడిసి వున్నాయి.

"లోపలికి రావచ్చా?" ఆమె కళ్ళ లోకి చూస్తూ అడిగాడు.

"రండి!" అంది తెప్పరిల్లి ప్రవీణ.

అతను లోపలికొచ్చి సోఫాలో

కేవలం సత్యం కోసం తనను నమ్మిన ప్రజను వదలి కాటికాపరయిన హరిశ్చంద్రుడు—

చాకలాడి మాటకోసం పెళ్ళాన్ని అడవుల పాలు చేసిన శ్రీరామచంద్రుడు- మానవ హృదయాల్లో శిలల్లా నిలిచిపోయారు.

మారుతున్న సమాజంలో సమాజిక పరమైన తప్పుడు పనికి, మానవతా దృక్పథంతో తనకు తాను నష్టపోయిన ఈ హరిశ్చంద్రుడి స్థానం ఎటువంటిది?

---

కూర్చున్నాడు. "ఇక్కడ ఆంధ్ర మహిళాసభలో మా పిన్ని కూతురు ఒకావిడ వుంటే చూసి పోదామని వచ్చాను. ఆటోలో వస్తుంటే నువ్వు బాల్కనీలో నిలబడి వుండటం కనిపించింది. అసలు నువ్వో కాదో అని కూడా అనుమానం వేసింది ఒక క్షణం. నువ్వే అయితే పల్కరించి పోదామని వచ్చాను" అన్నాడు రాజారావు సోఫాలో వెనక్కి వాలుతూ.

పెదవి కదపకుండా అతనికేసి చూస్తూ కూర్చుంది ప్రవీణ.

"ఇప్పుడు నాకు నిజంగానే అనుమానం వేస్తోంది. నువ్వు నువ్వేనా అని?" అంటూ అందంగా నవ్వేడు.

ఆ నవ్వు ఆమెను నాలుగేళ్ళ వెనక్కి తీసుకెళ్ళింది. మెరీనా సముద్రపు అలల నురగల్ని, వెన్నెలలో చిత్రంగా మెరిసే ఇసుక రేణువుల్ని గుర్తుకు తెచ్చింది.

మద్రాసులో ప్రెసిడెన్సీ కాలేజీలో చదివే రోజులు. అప్పుడు పరిచయమైనాడు రాజా తనకి. ఎంత మధురమైన కంఠం అతనిది! కృష్ణశాస్త్రి గేయాలని, కిన్నెరసాని పాటలని ఎంత హృద్యంగా గానం చేసి వినిపించే వాడు రాజా! ఎన్ని వెన్నెల సాయంత్రాలు అలల సంగీతం మధ్య అతని పాటలు వింటూ పరవశించిపోయింది తను!

ఒకనాడు పాట ఆపేసి తన చేతిని పట్టుకున్నాడు రాజా. తను నివ్వెరపోయింది. చేతిని గుంజి దగ్గరకు లాక్కోబోయాడు. ఒక్క విసురుతో చేతిని విడిపించుకొని చివాలున లేచి నిలబడింది. అతనికేసి తీక్షణంగా చూసింది. ఇసుకలో

విసవిసా నడుచుకుంటూ వచ్చే సింది. అంతే... ఆ తరువాత రాజా మరి కనిపించలేదు తనకి.

"ఏమిటి ఆలోచిస్తున్నావు?" అడి గాడు ఆమె కేసి నిశితంగా చూస్తూ.

"అఁ... ఏం లేదు" అంది ప్రవీణ ఆలోచనల్లోంచి తెప్పరిల్లి.

"మీ వారింకా రాలేదా ఆఫీసు నుంచి?"

"ఊళ్ళో లేరు. బొంబాయి వెళ్ళారు ఆఫీసర్స్ ట్రైనింగుకని."

"ఏ ఆఫీసు?"

చెప్పింది.

"అరె! నేను పనిచేసేది కూడా ఆ బాంకిలోనే. విజయవాడ బ్రాంచిలో ఉంటున్నాను ప్రస్తుతం" అన్నాడు రాజారావు.

"ఏదీ- మీవారి ఫోటో చూద్దామన్నా ఎక్కడా కనపడదేం?" అన్నాడు హాలంతా కలయజూస్తూ.

"ఒక్క నిమిషం" అని లేచి వెళ్ళి కబ్బోర్డు తెరిచి పెళ్ళి ఫోటో ఆల్బం తెచ్చి అతని ముందు టీపాయ్ మీద పెట్టింది ప్రవీణ.

"చూస్తూ వుండండి, కాఫీ పట్టు కొస్తాను" అ నివంటింటి కేసి నడి చింది. పావుగంటలో కాఫీ కలుపు కొని రెండు కప్పుల్లో పోసి ట్రేలో పెట్టుకొని హాల్లోకి వచ్చింది.

బయట వర్షం పెద్దదైంది.

వాన జల్లు కిటికీ గుండా హాల్లోపలికి చిమ్ముతోంది. లేచి వెళ్ళి కిటికీ తలుపులు మూసి వచ్చింది ప్రవీణ. ఇద్దరూ కాఫీ సిప్ చేస్తూ కొద్ది క్షణాలు మౌనంగా గడిపాక,

"ఈ చల్లని వాతావరణంలో ఈ వేడి వేడి కాఫీ సేవిస్తుంటే ఎంత హాయిగా ఉందో!" అన్నాడు రాజా-రావు.

"మీ పాట విని ఎంత కాలమైందో! ఒక పాట పాడి వినిపించండి!"

ఖాళీ కప్పు టీపాయ్ మీద పెడుతూ అంది ప్రవీణ. ఆ వెంటనే ఎందు కలా అడిగానా-అని నాలిక కరుచు కుంది.

"నీకు గుర్తుందా? ఆ రోజు నన్ను విదిలించుకొని వెళ్ళావు. ఆ క్షణం నుంచి నేను పాడటం మానేశాను. నా కంఠంలో ఆనాటి మార్దవం ఇప్పుడు లేదు ప్రవీణా!" అన్నాడు అతను.

ఇబ్బందిగా చూసింది అతని కేసి. అనవసరంగా ఆ ప్రసక్తి ఇప్పుడు ఎందుకు తెచ్చానా - అనిపించింది ఆమెకి.

బయట ఆకాశం ఉరిమింది. జిగే ల్మని ఒక మెరుపు మెరిసింది. క్షణాలలో అంతా చీకటి. కరెంటు పోయింది. ఆ ఫ్లాటు నిండా చిక్కని చీకటి అలుముకుంది.

"మీ దగ్గర అగ్గిపెట్టె వుందా?" అడిగింది ప్రవీణ.

"ఉంది" అని పాంటు జేబులోంచి అగ్గిపెట్టె తీసి చేతిని ముందుకి చాచాడు రాజారావు. అతని వేళ్ళు ఆమె చేతికి వెచ్చగా తగిలేయి. అగ్గిపెట్టె అందుకొని ప్రవీణ లేచింది.

తడుముకుంటూ అల్మైరా దగ్గరికి నడిచింది. తలుపు తెరిచి పై అర అంతా వెదికి కొవ్వొత్తిని చేతికి తీసుకొని వెలిగించింది. ఆరి పోకుండా అరచేతిని దీపానికి అడ్డం పెట్టి అతి జాగ్రత్తగా అడుగులో అడుగేసుకుంటూ సోఫా దగ్గరికి నడిచింది. టీపాయ్ మీదికి వంగ బోతుండగా బాల్కనీలోంచి విసురుగా వీచిన గాలికి కొవ్వొత్తి ఆరి పోయింది. తూలి ముందుకి పడ బోయిన ప్రవీణని అప్పుడే లేచిన రాజా అందుకున్నాడు. టీపాయి మీది కాఫీ కప్పులు కదిలి నేలమీదపడి ముక్కలైనయ్.

ఎక్కడో పిడుగు పడినట్టు పెడీల్మని ఆకాశం గర్జించింది. రాజారావు బాహువుల్లో, ప్రవీణ గుండెలు అదిరదిరి పడినయ్. ఆమె పెనుగులాడింది. ఆ పెనుగులాట కొద్ది క్షణాలు మాత్రమే. ఏ బల హీనత ఆమెని కమ్మివేసిందో, ఏ సెగలు ఆమెని కరిగించి వేసేయో, ఏ కోరికల రెక్కలు పురి విప్పి టపటపా కొట్టుకున్నాయో - ఆమె చేతులు అతని మెడని పెనవేసుకో సాగినయ్. ఆమె అధరాలు అతని వేడి నిశ్వాసాలకు స్పందించినయ్. మెరుపులు మెరుస్తూనే ఉన్నాయి. ఉరుములు వురుముతూనే ఉన్నాయి. కాని అవేవీ ఆ ఇద్దరికీ కనిపించటంలేదు, వినిపించటంలేదు.

అలా ఎంతసేపో....

ఆ పైన ఆలోచించలేక పోయింది.

* * *

చేదు జ్ఞాపకాలలోంచి ప్రస్తుతం లోకి దిగి ఉత్తరం చివరి పేరాని చదివింది—

"జరిగిపోయినవన్నీ గుర్తుకి తెచ్చి నిన్ను బ్లాక్ మెయిల్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ స్థితికి నన్ను దిగజార్చింది ఎవరో కాదు-నీ భర్తే. నువ్వంటే ఆయనకి పంచ ప్రాణా లని నాకు తెలుసు. ఏం చేస్తావో, ఎలా ఒప్పిస్తావో నాకు తెలీదు. నా మీద సెంట్రలాఫీసుకి రిపోర్టు పోకుండా చూడు. నీ మాట అతను కాదనడనే నమ్మకం నాకుంది. ఈ రాత్రి సరిగ్గా పన్నెండు గంటలకి నీకు ఫోన్ చేస్తాను. మేలుకుని వుండి నీ నిర్ణయం తెలుపు.

—రాజారావు"

దుఃఖం, అవమానం, కసి ముప్పిరి గొనగా ఆ ఉత్తరాన్ని ముక్కలుగా చింపెయ్యాలనుకుంది. సరిగ్గా అప్పుడే కాలింగ్ బెల్ మోగడంతో ఉలిక్కి పడింది ప్రవీణ. చేతిలోని ఉత్తరాన్ని దిండుకింద దాచి, హడావుడిగా లేచి వెళ్ళి తలుపు తీసింది. కణతల్ని చేత్తో రుద్దుకుంటూ లోపలికొచ్చి గదిలో మంచం మీద నీరసంగా వాలిపోయాడు మారుతీరావు.

"తల పోటుగా వుంది. ఏదైనా టాబ్లెట్టు ఉంటే పట్టుకురా ప్రవీణా!" అన్నాడు మంచం మీద వెల్లకిలా పడుకుని, మోచేతిని నుదురు మీద ఆనించి. అల్మేరా తెరిచి ప్లాస్టిక్ బాక్సంతా వెదికి ఒక అనాల్జిన్ మాత్ర తెచ్చిచ్చింది ప్రవీణ.

"ఉండండి! గ్లాసుతో మంచి నీళ్ళు తెస్తాను. ఇది వేసుకుని కాస్సేపు కళ్ళు మూసుకుని పడుకోండి. అంతలో కాఫీ కాచి తెస్తాను" అని వంటింట్లోకి నడిచింది. నీరసంగా మూలిగి అటు వేపుకి మళ్ళి పడుకోబోయిన మారుతీరావుకి దిండు కింద కదిలిన ఉత్తరం చేతికి తగిలింది. భార్య తెచ్చిచ్చిన గ్లాసందుకుని మాత్ర వేసుకుని నీళ్ళు తాగేడు.

"రెస్టుగా పడుకోండి కాసేపు" అంటూ ఖాళీ గ్లాసందుకుని అక్కడ్నించి కదిలింది ప్రవీణ.

రాత్రి పది దాటింది. వారపత్రిక చేతికి తీసుకుని చదవడానికి ప్రయత్నించింది ప్రవీణ. అక్షరాలు కలగాపులగంగా కనిపిస్తున్నాయి. ఆలోచన లెక్కడో తిరుగాడుతున్నాయి. "ప్రవీణా!" పక్కనే పడుకుని ఉన్న భర్త గొంతు విని ఉలిక్కి పడింది. "ఏం ప్రవీణా! లైటార్పి పడుకో కూడదూ?"

"నిద్ర రావడం లేదండీ! మీరు పడుకోండి! నేను కాసేపు చదువుకుంటాను" అంది ఇటుపక్కకి తిరుగుతూ.

మనసు నిలుపలేక పోయినా పంతంతో పత్రికలోని ఒక కథ చదివి ముగించింది.

దూరంగా వంతెనమీంచి రైలుకూత వినిపించింది.

ఉండి వుండీ ఎక్కడ్నుంచో కుక్క మొరుగుతోంది.

గోడ గడియారం పదకొండు కొట్టింది.

ఇంకా ఒక గంట!

కాలం అతి మెల్లగా కదులుతున్నట్టనిపించింది ప్రవీణకు. ఇటు తిరిగి భర్తకేసి చూసింది. గోడ వేపుకి తిరిగి పడుకుని వున్నాడు మారుతీరావు. మెల్లగా మంచం దిగి

బాల్కనీలోకి నడిచింది ప్రవీణ. చల్లగాలికి మనసు కాస్త సేదదీరి నట్టుగా అనిపించింది. చుక్కలు నిండిన నింగిలోకి చూసింది. నల్లటి పరదామీద చెల్లాచెదరుగా వెదజల్లిన ముత్యాల వలె మెరుస్తున్నాయి తారకలు. లోపలికి నడిచి గ్లాసుడు చల్లటి నీళ్ళుతాగి మళ్ళీ మంచ మెక్కింది. గోడ గడియారం కేసి చూసింది.

పన్నెండుకి ఇంకా పదినిమిషాలే వుంది!
ఆమె గుండె వేగం హెచ్చింది.

"ఏమండీ...ఏమండీ...." మెల్లగా పిలిచింది భర్తని. అతను ఉలక లేదు. గుండెలమీద చెయి వేసు కుని నిశ్చింతగా నిద్రపోతున్నాడు. "హమ్మయ్య!"అనుకుంది ప్రవీణ. గడియారం పన్నెండుసార్లు మోగింది. ఆ గంటలు తనగుండెల్లో కొడుతున్నట్టే అనిపించింది ప్రవీణకు.

అయిదు నిమిషాలు అయిదు యుగాల్లా గడిచేయి.
ఫోను మోగింది.

మంచంమీంచి గెంతినంత పనిచేసి టీపాయ్‌మీది టెలిఫోనందుకుంది ప్రవీణ.

"హలో...హలో..."

"హలో!" అంది.

"ప్రవీణా! నువ్వేనా?"

"ఊఁ..."

"ఏం తీర్మానించుకున్నావు? మాట్లా డావా మీ ఆయనతో?"

"లేదు."

"అంటే?"

"వారి ఆఫీసు వ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకోవడం నా కిష్టం లేదు."

"నా ఉత్తరం చదివే మాట్లాడు తున్నావా?"

"అవును." దృఢంగా అంది.

"అయితే విను. ఆఫీసు విషయాల్లో నువ్వు జోక్యం కలుగజేసుకోక పోతే, సాఫీగా సాగిపోతున్న నీ దాంపత్య జీవితంలో నేను జోక్యం కలుగజేసుకోవాల్సి వస్తుంది. తెలుసా?"

"నీ లాంటి నీచుడితో మాట్లాట్టమే పాపం" అని ఫోను పెట్టేసింది ప్రవీణ. ఫోను పెట్టేసి, వెనక్కి తిరిగిన ఆమెకు అప్పుడే అటు వేపుకి తిరిగి పడుకుంటోన్న భర్త కని పించాడు.

ఆ రాత్రి చాలా సేపటిదాకా నిద్ర పోలేక పోయింది ప్రవీణ.

ఆ మర్నాటి రోజు సాయంత్రం కింద విజిటర్స్ గదిలో మారుతీ రావు కెదురుగా కుర్చీలో కూర్చొని వున్నాడు రాజారావు. అంతకు ముందే ఎక్కడా అసభ్యతనీ, అశ్లీలాన్నీ ధ్వనింప జేయకుండా అతి నాజూగ్గా, చావు కబుర్ని చల్లగా చెప్పినట్టుగా, చేదు మాత్రకి తీపి పూతపూసి మింగించినట్టు - ఒకానొక దుర్ముహూర్తంలో ప్రవీణ కాలు జారిన ఉదంతం వినిపించాడు రాజారావు.

"చూడు మిస్టర్ రాజారావ్! నా భార్య కూడా ఎప్పుడో అవినీతికి పాల్పడిందని అంటున్నావు. అంచేత నువ్వు చేసిన నేరాన్ని కప్పిపుచ్చి వదిలేయాలని అడుగుతున్నావు. కాని ప్రవీణ చేసిన తప్పుకీ, నువ్వు పాల్పడిన అవినీతికి చాలా తేడావుంది మిస్టర్!

"నా భార్య చేసింది నేరమే అయితే దానివల్ల బాధపడేది నేను మాత్రమే. కానీ నీ నేరం అలా కాదు. అబద్ధపు డాక్యుమెంట్లను సృష్టించి ప్రజల సొమ్మును అపహరించగల సమర్థుడివి నువ్వు. నీ నేరం సామాజిక పరమైంది. అందుకే నిన్ను క్షమించలేను. సో యు కెన్ గెటవుట్."

"అంతేనా?"

"అంతే!"

"బాగా ఆలోచించే అంటున్నారా ఈ మాట?"

"ఆహా!"

"నేను చేసిన నేరం బయట పెట్టడంవల్ల నా వుద్యోగం మాత్రమే పోతుంది. కాని మీరు ప్రాణ సమానంగా ప్రేమించే మీ భార్య సంగతి బయట పెడితే, మీ పరువు, ప్రతిష్ట-ఈ ఊళ్ళో మీ పరపతి అంతా మంట గలిసి పోతుంది! ఆ తరువాత మీరు మీ భార్యని..."

"స్టాపిట్! ప్లీజ్ గెటవుట్!" అరిచాడు మారుతీరావు. తలొంచుకుని విసురుగా వెళ్ళిపోయాడు రాజారావు.

చేతుల్లో ముఖం దాచుకొని కాసేపు అలాగే కూర్చుండి పోయాడు మారుతీరావు. ఆ తరువాత మెల్లగా లేచి మేడ మెట్లెక్కి పైకి వెళ్ళాడు. మెట్లమీదే ఎదురైంది ప్రవీణ. ఆమె చేతిలో సూట్‌కేసు వుంది. ఏడ్చి ఏడ్చి ఆమె ముఖమంతా వుబ్బి వుంది. బుగ్గల మీద కన్నీటి చారికలు కనబడుతున్నాయి.

"ఎక్కడికి ప్రవీణా?" ఎంతో

మనోహర్ గుండెల నిండుగా కొత్త ఆశ చిగురించింది. తన కొడుక్కి చూపు వస్తుంది, వాడి జీవితం రంగుల మయం! మనోహర్ డాక్టర్‌కు ఫోన్ చేశాడు. రెండు నిమిషాలు మాట్లాడాడు. పదివేల ఫీజు తీసుకుని రెండు రోజుల్లో శ్యామ్‌కు ఆపరేషన్ చేస్తానన్నాడు డాక్టర్. మనోహర్ ఆనందం అంతా యింతాకాదు. స్నేహితులందరికీ ఫోన్స్ చేసి మరీ చెప్పాడు ఆ విషయం. 'నువ్వు మమ్మల్నందర్నీ చూస్తావురా' అంటూ శ్యామ్‌ను పైకెత్తి గిరగిరా తిప్పాడు. ఆ రోజు గడిచిపోయింది, భార్య ఇందుమతి క్లబ్‌నుంచి యింకా రాలేదు. బయట నుంచి వచ్చిన మనోహర్ శ్యామ్‌ను పిలిచాడు. జవాబు లేదు. నౌకర్లు వచ్చారు. అంతా కల్సి వెతికినా శ్యామ్ కనిపించలేదు. కళ్ళులేని శ్యామ్ ఎక్కడికి వెళ్ళగలడు? బంగళా మొత్తం వెతికారు. తోటలో స్విమ్మింగ్‌పూల్‌లో శ్యామ్ దొరికాడు నిర్జీవంగా. ఇంట్లో మనుషుల్ని, వస్తువుల్ని తోటలో ప్రతి చెట్టు ఆకుల కదలికల్నీ-గమనించగల, గుర్తించగల శ్యామ్‌స్విమ్మిగ్ పూల్‌లో ప్రమాదవశాత్తూ పడ్డాడు అనుకోడానికి మనోహర్ మనసు ఒప్పుకోలేదు.

కళ్ళుండీ బ్రతకలేని ఈ సమాజంలో కళ్ళమ్ముకుని బ్రతకడం సులభమని గుర్తించిన మట్టివాడు - తన కొడుకు కళ్ళమ్మడానికి సిద్ధపడ్డం, వాళ్ళ వొప్పందం శ్యామ్ విని ఉంటాడన్న నిజాన్ని మాత్రం అంగీకరించడానికి మనోహర్ మనసు ఒప్పుకోలేదు. *

